# అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

- సమాచార కమిషనర్ బుద్ద మురళి



**నవతెలంగాణ -సూర్యాపేట**

పౌరులు అడిగిన సమాచారాన్ని అధికారులు ఇవ్వాల్సిందేనని రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ బుద్ద మురళి అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈ చట్టం వినియోగదారుని చేతిలో ఆయుధం లాంటిదన్నారు. అడిగిన సమాచారాన్ని ఇవ్వాల్సిందేనని భారత ప్రభుత్వం చట్టంలో నిర్దేశించిందని స్పష్టం చేశారు. అవినీతిని అంతం చేసే ప్రక్రియలో ఒక భాగమే సమాచార హక్కు చట్టంను తీసుకు రావటం జరిగిందన్నారు. వినియోగదారులు కోరే సమాచారాన్ని 30 రోజుల్లో ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. అలా ఇవ్వని పక్షంలో రాష్ట్ర కమిషన్‌కు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. తెల్లకాగితంపై సమాచారం కోసం దరఖాస్తు చేసినా దానిని పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. కిందిస్థాయి నుంచి ప్రధానమంత్రి వరకు సమాచారహక్కు చట్టం కింద వివరాలు కోరే అవకాశం ప్రజలకు ఉన్నదన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరికీ సమాచారాన్ని తెలుసుకునే హక్కు ఉందన్నారు.

# సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి



ఆర్‌టీఏ కమీషనర్‌కు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**సూర్యాపేట, నవంబర్ 12 ప్రభాతవార్త :**

సమాచార హక్కుచట్టంపై ప్రతి ఒకరు అవగాహన కలిగి ఉండాలని సమాచార హక్కు చట్టం కమీషనర్ బుద్దా మురళీ అన్నారు. ఓ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం ఆయన జిల్లా కేంద్రానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను సన్మానించారు. చట్ట సభల్లో ఎమ్మెల్యే, ఎంపీలకు ఎంత హక్కు ఉందో ప్రజాస్వామ్యంలో సామాన్యుడికి కూడా అంతే హక్కు ఉందన్నారు. తెల్లకాగితం మీద ఫిర్యాదు వ్రాసి ప్రధానమంత్రి కార్యాలయం నుండి కూడా వివరాలను తెలుసుకోవచ్చాన్నారు. ఈ చట్టం ద్వారా సామాన్యుడికి ప్రశ్నించే వీలుకలిగిందన్నారు. ఏ పథకం, పనిలో భాగంగా మంజూరైన నిధులు, వాటి వినియోగం తదితర వివరాల గురించి తెలుసుకోవచ్చాన్నారు. సమాచార హక్కు చట్టం శక్తివంతమైనదని పేర్కొన్నారు. మూడు దశాబ్దాల పాటు జర్నలిస్టుగా పని చేసిన అనుభవం తనకు ఉందన్నారు. తనకు దక్కిన ఈ పదవీ జర్నలిస్టులందరికి దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల జర్నలిస్టులు వజ్జె వీరయ్య, గుండ శ్రీనివాస్‌గుప్తా, గోపిగుప్తా, ముశం హరిప్రసాద్, జహంగీర్, పెనుగొండ మల్లిఖార్జునరావు, వేణుగోపాల్, ఎడ్వర్డ్, ప్రవీన్, హరి, వెంకట్, సైదిరెడ్డి, కొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం
# ఎంతో శక్తివంతం

## రాష్ట్ర సమాచార కమిషనర్ బుద్దా మురళి




సూర్యాపేటలో సమావేశంలో మాట్లాడుతున్న సమాచార కమిషనర్ బుద్దా మురళి

సూర్యాపేట, నవంబర్ 12: సామాన్య ప్రజలకు ఓటుహక్కు తర్వాత అంతటి ప్రాధాన్యంతో కల్పించిన హక్కు సమాచార హక్కు చట్టమని, నిరక్షరాస్యులైనా ఈచట్టం ద్వారా తమకు కావాల్సిన సమాచారాన్ని హక్కుగా పొందవచ్చునని రాష్ట్ర సమాచార కమిషనర్ బుద్దా మురళి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కుచట్టమనేది సామాన్యులకు వజ్రాయుధం లాంటిదన్నారు. ప్రజలకు ఏ విషయం పైనైనా మాట్లాడేందుకు కల్పించిన వాక్ స్వాతంత్ర్యం ఎలా ఉంటుందో అదే మాదిరిగా ఏ ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల సమాచారాన్నైనా తెలుసుకునే హక్కు ఈ చట్టం ద్వారా పొందామన్నారు. మనం మాట్లాడాలంటే సమాచారం కావాలని అందువల్లే సమాచార హక్కు చట్టం రూపొందించారన్నారు. గతంలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని చట్టసభల్లో శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు మాత్రమే అడిగి పొందేవారని, సమాచార హక్కుచట్టం అమల్లోకి వచ్చిన తర్వాత సామాన్యులు సైతం ఏ ప్రభుత్వ శాఖకు సంబంధించిన సమాచారాన్నైనా దరఖాస్తు చేసుకొని పొందవచ్చునన్నారు. సామాన్య పౌరుడు సైతం ప్రధానమంత్రి కార్యాలయానికి సంబంధించిన సమాచారాన్నైనా కేవలం తెల్లకాగితంపై దరఖాస్తు చేసి పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు సమాచారం కోసం ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండే సమాచార అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చునని, నిరక్ష్యరాస్యులైతే వారికి సమాచార అధికారే వారి పేరున సమాచారానికి సంబంధించిన దరఖాస్తును రాసి సమాచారం అందిస్తారని చెప్పారు. సమాజంపై జర్నలిస్టులకు ఎంతో అవగాహన ఉంటుందని భావించి ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత కీలకమైన సమాచార హక్కు చట్టం కమిషనర్‌గా తనకు అవకాశం కల్పించారని చెప్పారు. తనకు దక్కిన ఈ గౌరవాన్ని జర్నలిస్టులందరికీ కల్పించినట్లుగా భావిస్తున్నట్లు చెప్పారు. సమర్థవంతంగా పనిచేసి ముఖ్యమంత్రి నమ్మకాన్ని, జర్నలిస్టుల గౌరవాన్ని పెంపొందించేలా పనిచేస్తానన్నారు.

ఈ విలేఖరుల సమావేశంలో టీయూడబ్ల్యూజే (143) జిల్లా అధ్యక్షుడు వజ్జే వీరయ్యయాదవ్, జర్నలిస్టులు గుండా శ్రీనివాస్‌గుప్తా, ఎస్‌కె.జహంగీర్, ప్రెస్‌క్లబ్ కార్యదర్శి ఎడ్వర్డ్, ముషం హరిప్రసాద్, నాగిరెడ్డి రామకృష్ణారెడ్డి, కొండా శ్రీనివాస్‌రావు, చంచల నరేష్, అమరగాని నాగేందర్, మన్నెం కృష్ణంరాజు, కేవీఎల్, ప్రవీణ్, రాజు, సురేష్, పాషా, రవి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్‌గా ఎన్నికైన బుద్దా మురళిని జర్నలిస్టులు ఘనంగా సత్కరించారు.

# సమాచార హక్కు చట్టం సామాన్యులకు వజ్రాయుధం

● రాష్ట్ర సమాచార కమిషనర్ బుద్దా మురళి



మాట్లాడుతున్న రాష్ట్ర సమాచార కమిషనర్ మురళి

కుడకుడరోడ్డు : ప్రతి సామాన్య పౌరుడికి ఓటు హక్కు, వాక్ స్వాతంత్ర్యపు హక్కు ఉన్నట్టే సమాచార హక్కు చట్టం కూడా ప్రధానమైందని, సామాన్య ప్రజలకు అన్ని శాఖల్లో సమాచారం పొందేందుకు వజ్రాయుధంగా సమాచార హక్కు తోడ్పడుతుందని దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగుండాలని రాష్ట్ర సమాచార కమిషనర్ బుద్దా మురళి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయనను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల్లో, సంస్థల్లో సమాచారాన్ని తెలుసుకొవచ్చన్నారు. గతంలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారాన్ని చట్టసభల్లో శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు మాత్రమే అడిగి పొందే వారని, సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిన తరువాత సామాన్యులు సైతం ఏ ప్రభుత్వ శాఖకు సంబంధించిన సమాచారన్నైనా దరఖాస్తు చేసుకొని పొందొచ్చన్నారు. ప్రజలు అవసరమున్న సమాచారం కోసం ఆయా కార్యాలయాల్లో ఉండే సమాచార అధికారికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఒకవేళ నిరక్షరాస్యులైతే సమాచార అధికారే వారి పేరున సంబంధిత దరఖాస్తును రాసి సమాచారం అందిస్తామన్నారు. జర్నలిస్టులకు సమాజంపై ఎంతో అవగాహన ఉంటుందని భావించి సీఎం కేసీఆర్ ఎంతో నమ్మకం ఉంచి అత్యంత కీలకమైన సమాచార హక్కు చట్టం కమిషనర్‌గా తనను నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో జర్నలిస్టులు వజ్జే వీరయ్య, గుండా శ్రీనివాస్‌గుప్త, జహంగీర్, ఎడ్వర్డ్, హరిప్రసాద్, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రావు, నరేష్, రాజు, నాగేందర్, ప్రవీణ్, సురేష్, పాషా, రవి, మల్లికార్జున్, వేణు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఆరోపించారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించుకుం

ఖర్, శ్రీనివాస్‌రెడ్డి, నాగమని, మంగ, రామకృష్ణ ఉన్నారు.

# సమాచారం తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికీ ఉంది

**● సమాచార హక్కు కమిషనర్ మురళి**

**సూర్యాపేటటౌన్:** సమాచారం తెలుసుకునే హక్కు ప్రతి పౌరుడికీ ఉందని సమాచార హక్కు కమిషనర్ ముద్దా మురళీ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయనున్నట్లు తెలిపారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం లాంటిదన్నారు. ప్రధానమంత్రి కార్యాలయానికి తెల్లకాగితంపై కొంత మంది సమాచారం హక్కు చట్టం దరఖాస్తు చేసుకుంటే సమాధానం చెప్పామన్నారు. రాయడం రాకపోతే ఆ కార్యాలయంలో అధికారుల సహకారంతో దరఖాస్తును నింపి కార్యాలయంలో అందజేసే ప్రతి అధికారి సమాధానం చెప్పాల్సి ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి అందుతున్న నిధులు ఖర్చు, అభివృద్ధిపై కార్యాలయంలో జరుగుతున్న పనులపై సమాచారాన్ని కోరే హక్కు ప్రతిపౌరునికీ ఉందన్నారు. సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తాను మూడు దశాబ్దాలుగా జర్నలిస్టుగా ప్రజల పక్షాన పని చేసినట్లు తెలిపారు. సమాజంపై అవగాహన ఉంటుందని భావించిన ప్ర భుత్వం తనను సమాచార హక్కు చట్టం కమిషనర్‌గా నియామకం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు గౌరవం దక్కే విధంగా పని చేస్తుందన్నారు. ఈ సమావేశంలో విలేకరులు పజ్జె వీరయ్యయాదవ్, గుండా శ్రీనివాస్‌గుప్తా, గునగంటి వెంకటేశ్వరు, గోపి తదితరులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మురళి


ప్రెస్ క్లబ్ సూర్యాపేట
రి.నెం: 623 / 13
PRESS CLUB


ప్రెస్